క్లుప్తంగా

కుమారస్వామికి పూజలు

శ్రీశైలంటెంపుల్: శ్రీశైల శ్రీభ్రమరాంబామల్లికార్జునస్వామివార్ల ఆలయ ప్రాంగణంలోని కుమారస్వామి ఉపాలయంలో మంగళవారం సందర్భంగా అర్చకులు విశేష క్రతువులను నిర్వహించారు. కుమారస్వామికి అభిషేకము, సుబ్రహ్మణ్య, అష్టోత్తరము చేసిన అనంతరం స్తోత్రపారాయణాలు చేశారు. స్వామివారికి పంచామృతాలు, వివిధ పండ్ల రసాలతో అభిషేక కార్యక్రమం నిర్వహించారు.

నానో యూరియాతో అధిక దిగుబడులు



రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

నందికొట్కూరు రూరల్: మండలంలోని రైతులు నానో యూరియాను వాడటం వల్ల అధిక దిగుబడులు సాధించవచ్చని మండల వ్యవసాయాధికారి షేక్షావలి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని మల్యాల గ్రామంలో రైతులకు నానో యూరియా వాడకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నానో యూరియా ఎకరాకు 500ఎంఎల్ స్ప్రే చేయాలని దీని ద్వారా మొక్కలు ఏపుగా పెరిగి అధిక దిగుబడికి దోహద పడుతుందని అన్నారు. నానో ఎరువు రైతుభరోసా కేంద్రాల్లో లభిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో వీఏఏ శాంతిరాజు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

అనాథలకు దుప్పట్ల పంపిణీ



అనాథకు దుప్పటి అందజేస్తున్న దాతలు

జూపాడుబంగ్లా: కేజీ రోడ్డు వెంట ఉన్న అనాథలకు ఆత్మకూరు రెవెన్యూ డివిజనల్ కార్యాలయ అధికారులు దుప్పట్లు పంపిణీ చేసి మానవత్వం చాటుకున్నారు. ఆత్మకూరు ఆర్డీఓ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఏఓ సిరాజుద్దీన్, డీటీలు రామచంద్రరావు, అరుణ ఆత్మకూరు నుంచి నందికొట్కూరు వరకు కర్నూలు – గుంటూరు రహదారి వెంట ఉన్న అనాథలకు దుప్పట్లు అందజేశారు.

దాతల సేవలు మరువలేనివి

మిడుతూరు: విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం దాతలు అందిస్తున్న సేవలు మరువలేనివని ఎంఈఓ–2 శ్రీనాథ్ అన్నారు. మంగళవారం స్థానిక భవిత కేంద్రంలోని దివ్యాంగ చిన్నారులకు నందికొట్కూరు పల్లె ప్రియాంక సేవా సమితి సహకారంతో టీచింగ్, లర్నింగ్ మెటీరియల్‌ను ఎంఈఓ శ్రీనాథ్ చేతుల మీదుగా అందజేశారు. ఎంఈఓ మాట్లాడుతూ దివ్యాంగుల చిన్నారుల సంక్షేమానికి దాతలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ స్కూల్ హెచ్ఎం శాంతి, ఫిజియోథెరపీ వైద్యులు డాలు శ్రీధర్, సహిత విద్య ఉపాధ్యాయులు షహనాజ్, మియ్యబాషా పాల్గొన్నారు.

బదిలీ ఎంపీడీఓకు సన్మానం



ఎంపీడీఓ మేరిని సన్మానిస్తున్న సిబ్బంది

కొత్తపల్లి: బదిలీపై వెళ్తున్న ఎంపీడీఓ దాసరి మేరిని మంగళవారం స్థానిక ఎంపీడీఓ సమావేశ భవనంలో సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఎస్ఆర్ఈజీఎస్ సిబ్బంది సన్మానించారు. వెళ్లే ప్రతి చోట ఉత్తమ సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ సుబ్రహ్మణ్యం, పీఆర్ఏఈ రామచంద్రయ్య, స్వచ్ఛభారత్ మండల కో–ఆర్డినేటర్ నారాయణ ఆచారి తదితరులు పాల్గొన్నారు.

అక్రమ మద్యం పట్టివేత

పగిడ్యాల: ముచ్చుమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలోని లక్ష్మాపురం క్రాస్ రోడ్డు వద్ద మంగళవారం రాత్రి చేపట్టిన వాహనాల తనిఖీలో అక్రమ మద్యంను పట్టివేసినట్లు ఎస్ఐ జయశేఖర్ తెలిపారు. జూపాడుబంగ్లా మండలం భాస్కరాపురం గ్రామానికి చెందిన రామకృష్ణ కుమారుడు చంద్రప్రవీణ్‌కుమార్ నందికొట్కూరు నుంచి తరలిస్తున్న 25 మద్యం బాటిళ్లను గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. నిందితునిపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేశామన్నారు.

86 శాతం కులగణన పూర్తి

వెలుగోడు: మండలంలో 86 శాతం కుటుంబాల్లో కుల గణన సర్వే పూర్తి చేసినట్లు ఎంపీడీఓ షేక్ అమానుల్లా తెలిపారు. మంగళవారం పట్టణంలో కుల గణన సర్వేను పరిశీలించారు. మండలంలో పారదర్శకంగా సర్వే చేపడుతున్నట్లు చెప్పారు.

87.17 శాతం కుల గణన సర్వే పూర్తి

పాములపాడు: మండలంలో కుల గణన సర్వే 87.17శాతం పూర్తయ్యిందని ఎంపీడీఓ గోపీకృష్ణ మంగళవారం తెలిపారు. మండలంలో 14,506 కుటుంబాలు ఉన్నాయని, ఇప్పటి వరకు 12,645 కుటుంబాల సర్వే పూర్తయ్యిందని వివరించారు. ఫిబ్రవరి 4వ తేదీ వరకు మాత్రమే సమయం ఉందని, ఆ లోపు 100శాతం పూర్తి చేస్తామన్నారు.

రోడ్లు మెరుగ్గా.. ప్రయాణం సాఫీగా

- గ్రామీణుల ఏళ్ల నాటి కష్టాలకు చెక్
- పాములపాడు మండలంలో రూ.11.63 కోట్లతో బీటీ రోడ్ల నిర్మాణం
- హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామీణ ప్రాంత వాసులు



చెలిమిల్ల - దుద్యాల బీటీ రహదారి



కృష్ణారావుపేట - సిద్దేశ్వరం రోడ్డు



బానుముక్కల - సుంకులమ్మకొట్టాల బీటీ రహదారి



పాములపాడు: గతంలో మండలంలో పలు గ్రామాలకు రహదారులు సరిగాలేక ప్రజలు వాటిపై ప్రయాణించాలంటే నరకాన్ని చవిచూశారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ అధికారంలోకి వచ్చాక గ్రామాలకు బీటీ రహదారులు నిర్మించడంతో ప్రయాణాలు సుగమం అయ్యాయి. దీంతో గ్రామీణ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

రూ.8.40 కోట్లతో సిద్దేశ్వరం రహదారి

మండలంలోని కృష్ణారావుపేట గ్రామం నుంచి జూపాడుబంగ్లా మండలం సిద్దేశ్వరం, రామసముద్రం గ్రామాలకు మట్టి రహదారి ఉండేది. సంవత్సరాల తరబడి గుంతల మయమైన ఈ రహదారిలోనే ప్రజలు రాకపోకలు సాగించేవారు. ఈ రహదారి ఆ గ్రామాలకే కాకుండా మండలంలోని కోల్సనందాపురం, మిట్టకందాల గ్రామాల ప్రజలకు అవసరమే. పొలాలకు వెళ్లే కూలీలు కూడా ఈ రహదారితో చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చేది. గతంలో ఎవరూ ఈ రహదారిని పట్టించుకున్న పాపాన పోలేదు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రాగానే గ్రామీణ రహదారులకు ప్రాధాన్యత కల్పించింది. ఈ క్రమంలో 2020వ సంవత్సరంలో ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన కింద కృష్ణారావుపేట నుంచి సిద్దేశ్వరం వయా మిట్టకందాల గ్రామం వరకు 11.20 కిలోమీటర్ల వరకు రూ.8.40 కోట్లతో నిర్మాణం చేపట్టారు. 5 సంవత్సరాల పాటు నిర్వహణకు గాను రూ. 50.40లక్షలు కేటాయించారు. ప్రస్తుతం రహదారి పనులు పూర్తవ్వడంతో ఆయా గ్రామాల ప్రజలు ప్రయాణకష్టాలకు చెక్‌పడిందని సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

బీటీ రోడ్డుకు మరమ్మతులు

బానుముక్కల మలుపు నుంచి వేంపెంట గ్రామం వరకు ఉన్న బీటీ రహదారి గోతుల మయంగా ఉండేది. ఈ రహదారిలో నిత్యం వందల సంఖ్యలో వాహనాల రాకపోకలు సాగిస్తుంటాయి. నంద్యాలకు కూడా ఈ రహదారి గుండానే వాహనాల రాకపోకలు సాగుతున్నాయి. బీటీ రహదారి దెబ్బతినడంతో వేంపెంట, బానకచెర్ల, బానుముక్కల గ్రామాల ప్రజలు నరకయాతన అనుభవించారు. ప్రస్తుత ప్రభుత్వం రహదారి మరమ్మతులకు బానుముక్కల నుంచి వేంపెంట గ్రామ పంచాయతీ మజరా సుంకులమ్మ కొట్టాల వరకు 6కిలోమీటర్లు మేర రూ.1.50 కోట్లు. అలాగే మండలంలోని చెలిమిల్ల గ్రామం నుంచి కొత్తపల్లి మండలం దుద్యాల వరకు 5 కిలోమీటర్లు రూ. 80లక్షలు, మద్దూరు గ్రామం నుంచి మజరా పెంచికలపల్లి గ్రామం వరకు వరకు 2 కిలో మీటర్లకు రూ.38లక్షలు మంజూరు చేయడంతో గ్రామీణ రహదారులకు మోక్షం లభించింది.

గతంలో నరకం చూశాం



అప్పట్లో మట్టి రోడ్డు ఉండేది. అది కూడా గుంతలు పడిఉండేది. ఆ రోడ్డు మీద ప్రయాణం చేయాలంటే నరకంగా ఉండేది. ఇప్పుడు తారు రోడ్డు వేశారు. ఎద్దుల బండ్లు, ఆటోలు, బైకులపై ప్రయాణం చేయడానికి ఎలాంటి ఇబ్బంది లేదు. సీఎం జగనన్న మళ్లీ సీఎం అయితేనే గ్రామాల అభివృద్ధి. – **సత్యాలు, కృష్ణారావుపేట**

బీటీ రోడ్డు వేశారు



నేను ప్రతి రోజు వేంపెంట నుంచి బైక్‌పై ఆత్మకూరుకు వెళ్తాను. ప్రస్తుతం బీటీ రోడ్డు పనులు చివరి దశలో ఉన్నాయి. ఇక నుంచి సులభంగా ప్రయాణం చేయవచ్చు. రోడ్డు పనులు చేపట్టక ముందు రోడ్డంతా గోతులే. వర్షాకాలం చాలా మంది కింద పడి గాయాల పాలైన సంఘటనలు అనేకం. అటవీ ప్రాంతం మధ్యలో వేంపెంట రోడ్డు బాగా లేనప్పుడు భయంగా ప్రయాణం చేయాల్సి వచ్చేది. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. –**రాజు, ల్యాబ్ టెక్నీషియన్, వేంపెంట**

కొత్త రోడ్డుతో ప్రయాణం బాగుంది



నేను కార్పెంటర్ పని చేస్తాను. ప్రతి రోజు ఆత్మకూరుకు వెళతాను. పనికి బయటకు వెళితే రాత్రి ఎప్పుడంటే అప్పుడు వస్తుంటాను. రోడ్డు పై పెద్ద పెద్ద గుంతలుండేవి. ఇప్పుడు చెలిమిల్ల నుంచి దుద్యాలకు రోడ్డు వేయడంతో సంతోషంగా రయ్‌నా ప్రయాణం సాగిస్తున్నాం. ఏ టైంలోనైనా నిశ్చింతంగా ప్రయాణం చేయగల్గుతున్నాం. – **మాలిక్, ఇస్కాల**

ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టండి

ఆత్మకూరు: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ప్రభాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో మంగళవారం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం మతోన్మాదం, ప్రజావ్యతిరేక విధానాలు, నిత్యవసర వస్తువులు, పెట్రోల్ డీజిల్ ధరలు పెంపు లాంటి ఎన్నో ప్రజావ్యతిరేక విధానాలు అవలంభిస్తుందన్నారు. వచ్చే ఎన్నికల్లో ఓటు ద్వారా బీజేపీకి గుణపాటం చెప్పాలని కోరారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు రాజశేఖర్, ఏసురత్నం, రణధీర్, సురేందర్, ఇస్మాయిల్ పాల్గొన్నారు.

కార్మికులపై కక్షసాధింపు మానుకోవాలి

ఆత్మకూరు: విశాఖపట్టణంలోని డీపీటీఓ ఎన్ఎమ్‌యూఏ సభ్యులపై కక్షసాధింపు చర్యలు మానుకోవాలని ఆత్మకూరు డిపో ఎమ్ఎమ్‌యూఏ రాష్ట్ర కార్యదర్శి షఫివుల్లా అన్నారు. పట్టణంలోని ఆర్టీసీ డిపో ఆవరణలో మంగళవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విశాఖపట్టణం ఆర్టీసీ డిపో డీపీటీఓ సంస్థకు నష్టం కలిగించే విధంగా షెడ్యూల్ తయారు చేస్తూ బదిలీల్లో మార్పులు చేస్తూ ఉద్యోగులను వేధిస్తున్నారన్నారు. సత్వరమే విశాఖలో అరెస్ట్ చేసిన ఎన్ఎమ్‌యూఏ నాయకులను విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎన్ఎమ్‌యూఏ నాయకులు హరినాథ్‌రెడ్డి, కుమార్, బాషా, కలిముల్లా, అజాద్, షఫివుల్లా పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

జూపాడుబంగ్లా: మండలంలోని 80బన్నూరు గ్రామానికి చెందిన అర్లపోగు ప్రేమానందం (50) అనే వ్యక్తి మంగళవారం అనారోగ్యంతో మృతిచెందాడు. ఆయన కుటుంబానికి శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి, ఎల్లారెడ్డి సహకారంతో గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు నూనెపల్లె నాగిరెడ్డి, అంజి, రాజేష్, సామేలు, శ్రీను, బాలు తదితరులు రూ.5వేల నగదును అందజేశారు.

మహాత్ముడి బాటలో నడవాలి



గాంధీజీ చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న బైరెడ్డి సిద్ధార్థరెడ్డి, ఆర్యవైశ్య సంఘం నాయకులు

నందికొట్కూరు: ప్రతి ఒక్కరూ మహాత్మాగాంధీ బాటలో నడవాలని శాప్ రాష్ట్ర చైర్మన్, రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు బైరెడ్డి సిద్ధార్థరెడ్డి అన్నారు. మంగళవారం గాంధీజీ వర్ధంతిని పురస్కరించుకొని పట్టణంలోని కౌన్సిలరు రూపాదేవి స్వగృహంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు శ్రీనివాసరెడ్డి, గఫార్, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు మన్సూర్, నాయకులు అబుబక్కర్, ఉస్మాన్‌బేగ్, రమేష్, ఆర్యవైశ్య సంఘం నాయకులు సత్యనారాయణ, రామమూర్తి తదితరులు పాల్గొన్నారు. అనంతరం పట్టణంలోని కోట వీధికి చెందిన బంగారు రమణారెడ్డి కుమారుడు బంగారు వేణుగోపాల్‌రెడ్డి(45) గుండెపోటుతో సోమవారం కర్నూలులో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బైరెడ్డి సిద్ధార్థరెడ్డి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళుల్పరించారు. కుటుంబ సభ్యులను సిద్ధార్థరెడ్డి పరామర్శించారు.

గాంధీజీకి నివాళి

శ్రీశైలంప్రాజెక్ట్: జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా మంగళవారం ఐటీడీఏ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న మహాత్మాగాంధీ విగ్రహానికి ఐటీ డీఏ ప్రాజెక్ట్ అధికారి డా.బి.రవీంద్రారెడ్డి ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ లతతిప్పిరెడ్డి , ఏపీఓ సురేష్ కుమార్, అధికారులు పూలమాలవేసి నివాళులర్పించారు.

వెలుగోడు: గాంధీ నగర్‌లోని మహాత్ముడి విగ్రహానికి ఆర్యవైశ్య సంఘం మండల కమిటీ, నవ నిర్మాణ కమిటీ సభ్యులు గాంధీజీ విగ్రహానికి పూలమాల వేశారు. లిటిల్ ఏంజిల్స్ పాఠశాలలో కరస్పాండెంట్ ఇమ్మానుయేలు, ఉపాధ్యాయులు గాంధీజీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పట్టణంలోని క్రాంతి వికలాంగుల పాఠశాలలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు బచ్చు రాము ఆధ్వర్యంలో విద్యార్థులకు బెడ్లు, అరటి పండ్లు, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బళ్లాని వెంకట సత్యనారాయణ, బొగ్గారపు లక్ష్మీనారాయణ, పరుచూరి కుమార్, లాలం మల్లికార్జున పాల్గొన్నారు.

ఆరుగురిపై కేసు నమోదు

మహానంది: బొల్లవరంలో ఇరువర్గాల మధ్య స్థలం, దారి విషయంలో ఘర్షణ చోటు చేసుకోవడంతో ఆరుగురిపై కేసు నమోదు చేసినట్లు మహానంది ఎస్ఐ నాగేంద్రప్రసాద్ తెలిపారు. బొల్లవరం గ్రామంలోని గొల్లపేటలో మేకల దీపకుమారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు.

ఆర్‌బీకేల్లో మొక్కజొన్న కొనుగోళ్లు

వెలుగోడు: రైతు భరోసా కేంద్రాల్లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆత్మకూరు ఏడీఏ ఆంజనేయులు తెలిపారు. మంగళవారం రేగడగూడురులో ఆర్‌బీకేను తనిఖీ చేశారు. ఏడీఏ మాట్లాడుతూ..బహిరంగ మార్కెట్‌లో మొక్కజొన్న ధాన్యం అమ్ముకొని నష్టపోకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం గ్రామాల్లోనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిందన్నారు. ప్రస్తుత మార్కెట్ ధరకు మించే కొనుగోలు చేస్తున్నామన్నారు. హమాలి, రవాణా ఖర్చులు ప్రభుత్వమే భరిస్తుందన్నారు. క్వింటాల్ రూ.3,180 మద్దతు ధర ఉందని చెప్పారు. రైతులు తమ ధాన్యాన్ని ఆర్‌బీకేల్లో విక్రయించి లాభాలు పొందాలని సూచించారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలనుర .కార్యక్రమంలో ఏవో పవన్ కుమార్, ఆర్‌బీకే ఇన్‌చార్జులు లక్ష్మీప్రసన్న, రూప పాల్గొన్నారు.

అతివేగంతో ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు

మహానంది: మితిమీరిన వేగంతో వాహనాలు నడిపి ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దని మహానంది, బండి ఆత్మకూరు ఎస్ఐలు నాగేంద్రప్రసాద్, మల్లికార్జున తెలిపారు. నంద్యాల–గిద్దలూరు నల్లమల ఘాట్ రోడ్డులోని గాజులపల్లె చెక్‌పోస్టు వద్ద మంగళవారం రాత్రి వాహనాల తనిఖీ నిర్వహించారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీలు చేసి పంపుతున్నట్లు తెలిపారు.

రజకులు అన్నిరంగాల్లో రాణించాలి



జిల్లెల శ్రీరాములును సన్మానిస్తున్న రజక నాయకులు

జూపాడుబంగ్లా: రజకులు అన్నిరంగాల్లో రాణించాలని ఆల్ ఇండియా దోభీ మహాసంఘ్ రాష్ట్ర అధ్యక్షుడు జిల్లెల శ్రీరాములు అన్నారు. మంగళవారం మండలకేంద్రమైన జూపాడుబంగ్లాలోని ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రజకుల జనాభాను అనుసరించి రాజకీయ రంగాల్లో రిజర్వేషన్లు కల్పించి సీట్లు కేటాయించాలన్నారు. తెలుగు రాష్ట్రాల్లోని రజకులను ఎస్సీలుగా గుర్తించి రిజర్వేషన్ అమలు అయ్యేలా చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం జూపాడుబంగ్లా రజక సంక్షేమ సంఘం నాయకులు బస్తిపాటి మౌలాలి, అధ్యక్షుడు రామాంజనేయులు, నాయకులు వెంకటస్వామి, శ్రీరాములును సత్కరించారు.

మహిళలకు పెద్దపీట



సీఎం వైఎస్ జగనన్న చిత్ర పటానికి పాలాభిషేకం చేస్తున్న చైర్మన్, కమిషనర్, పొదుపు మహిళలు



కార్యక్రమానికి హాజరైన పొదుపు మహిళలు

నందికొట్కూరు: సంక్షేమ పథకాల్లో, స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు పెద్ద పీట వేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని జై కిసాన్ పార్కులో 8, 9, 10, 11, 15, 18, 20, 21, 26, 28, 29వ వార్డులకు చెందిన 177 పొదుపు సంఘాలకు నాల్గవ విడత వైఎస్సార్ ఆసరా సంబరాలు నిర్వహించారు. దీంతో వైఎస్సార్ ఆసరా సంబరాలు ముగిశాయి. ఈ సందర్భంగా పొదుపు మహిళలతో కలసి సీఎం వైఎస్ జగనన్న చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. పొదుపు మహిళలు ఆనందంగా కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. పొదుపు మహిళలకు వైఎస్సార్ ఆసరా మెగా చెక్కును ఆయన అందజేశారు. మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ అక్కాచెల్లెమ్మలకు మేలు చేసింది జగనన్న ప్రభుత్వమేనన్నారు. పేదల సొంతింటి కల సాకారం చేసి వారి గుండెలో నిలిచిపోయారన్నారు. డ్వాక్రా రుణాలు మాఫీ చేస్తానని చెప్పి మోసం చేసిన చంద్రబాబు గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వైఎస్సార్ ఆసరా, సున్నా వడ్డీ, చేయూత వంటి సంక్షేమ పథకాలు పేద మహిళల ఆర్థిక స్వావలంబనతో పాటు కుటుంబాన్ని ఆర్థికంగా ప్రగతి బాటలో నడిపిస్తున్నాయన్నారు. వైఎస్సార్ ఆసరా పథకం నాల్గవ విడత కింద 197 పొదుపు రూ. 1.85 కోట్లు మహిళలకు లబ్ది చేకూరిందని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కిషోర్, వైస్ చైర్మన్ ప్రశాంతి, కౌన్సిలర్లు హామీద్, లాలు, మెప్మా సీఎంఎం శాంతకుమారి, వైఎస్సార్‌సీపీ నాయకులు సులోచనమ్మ, బ్రహ్మయ్య, వీఆర్ శ్రీను, కుర్వ శ్రీను, రజనీకుమార్‌రెడ్డి, పట్టణ సమాఖ్య ప్రెసిడెంట్ ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆత్మ బంధువు సీఎం వైఎస్ జగనన్న



పట్టణంలో టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిన నాయకులతో సిద్ధార్థరెడ్డి



వైఎస్సార్‌సీపీలో చేరిన తరిగోపుల తెలుగు దేశం పార్టీ నాయకులు

- శాప్ రాష్ట్ర చైర్మన్, యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు బైరెడ్డి సిద్ధార్థరెడ్డి
- టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి భారీగా చేరికలు
- తరిగోపులలో టీడీపీ ఖాళీ

నందికొట్కూరు: పేదల ఆత్మ బంధువు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డేనని శాప్ రాష్ట్ర చైర్మన్, యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు బైరెడ్డి సిద్ధార్థరెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని 8వ వార్డుకు చెందిన టీడీపీ పార్టీ నుంచి ముస్లిం మైనార్టీ నాయకులు షేక్షావలి ఆధ్వర్యంలో బైరెడ్డి సిద్ధార్థరెడ్డి సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో వంశీ, ఠాగూర్, సుమంత్, ఉపేంద్రా, విజయ్, భరత్, ఈశ్వర్, బషీర్, ముస్తాక్, అజయ్, రహీం, బాషా, పండు, మహమ్మద్, బాబుల్, వలి, రషీద్, షఫి, ఆరిఫ్, జిలానీ, షబీర్, మగ్బూల్, మన్సూర్, ఖాజామియ్యా, ముజీబ్, అలిసాహెబ్, సుమంత్, మోహుజ్, సుల్తాన్‌తో పాటు 70 మంది చేరారు. సిద్ధార్థరెడ్డి వారికి పార్టీ కండువా కప్పి వైఎస్సార్‌సీపీలో ఆహ్వానించారు. అలాగే పట్టణంలోని మార్కెట్ యార్డులో గెస్ట్‌హౌస్‌లో జూపాడుబంగ్లా మండలంలోని తరిగోపుల, రామసముద్రం గ్రామాల నుంచి బాలస్వామి ఆధ్వర్యంలో కొలమయ్య, నాగన్న, నాగేశ్వరరావు, శేఖర్, వీరాస్వామి, కృష్ణ, పెద్ద స్వామన్న, వెంకటయ్య, ముర్తుజావలి, మధు, నాగేంద్ర, నాగశేషన్న, నాగమధు, గానుగ ముర్తుజావలి, నారాయణ, లక్ష్మన్న, ప్రసాద్, సుంకన్న, అయ్యస్వామి, రామూర్తి, జంగిల్ సాహెబ్, శ్రీరాములు, వెంకటరమణ, వెంకటేశ్వర్లు, నాయుడు, దేవుడు, పెద్ద స్వామి, సిద్దయ్య, హరినాయుడు, భూషయ్య, శంకర్‌నాయుడు, రంగస్వామి, హుసేన్‌బాషా, నరసింహా, మహేష్, పెద్ద నాగేంద్ర, హరి, ముత్తు, మహేంద్ర, రమణ, రమేష్, శివ, దేవరాజు, రాముడుతో పాటు 100 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి.

సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వైఎస్సార్‌సీపీలోకి..

తరిగోపుల గ్రామంలో తెలుగు దేశం పార్టీ ఖాళీ అయ్యిందని సిద్ధార్థరెడ్డి తెలిపారు. జగనన్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వైఎస్సార్‌సీపీలోకి భారీగా చేరడం జరిగిందన్నారు. వచ్చే ఎన్నికల్లో అందరం ఫ్యాన్ గుర్తుపై ఓటేసి మనపై సీఎం వైఎస్ జగనన్నకు ఉన్న నమ్మకాన్ని నిలబెడదామన్నారు. నందికొట్కూరు గఢ్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అడ్డా అని మరో సారి నిరూపించాలని పిలుపునిచ్చారు. చంద్రబాబు కల్లబొల్లి మాటలు నమ్మే పరిస్థితి లేదని చెప్పారు. ప్రతిపక్షాల దుష్ప్రచారాన్ని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు తిప్పికొట్టాలన్నారు. సార్వత్రిక ఎన్నికలకు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి, జూపాడు బంగ్లా మండలం వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు తోకల కృష్ణారెడ్డి, జేఏసీ కన్వీనర్ నాగార్జునరెడ్డి, నాయకులు రమేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చెంచు కుటుంబాలను ఆదుకోవాలి

జూపాడుబంగ్లా: మండలంలోని 80బన్నూరు, కొత్తసిద్దేశ్వరం గ్రామాల్లోని చెంచుల కుటుంబాలను ఆదుకోవాలని సీపీఐ పార్టీ నాయకుడు రమేష్‌బాబు డిమాండ్ చేశారు. మంగళవారం జూపాడుబంగ్లా తహసీల్దార్ కార్యాలయం వద్ద చెంచుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ధర్నా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఇప్పటిదాకా చెంచులకు ఐటీడీఏ, రెవెన్యూ అధికారులు ఇళ్లస్థలాలు కేటాయించకపోవటంతో ఇళ్లులేక చెంచుల కుటుంబాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు పుల్లన్న, నరసింహా, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం

మిడుతూరు: మండల పరిధిలోని వీపనగండ్ల గ్రామానికి చెందిన ఓ వ్యక్తి నుంచి 25 బాటిళ్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ జగన్‌మోహన్ మంగళవారం తెలిపారు. గ్రామానికి చెందిన చెంచన్న అనే వ్యక్తి మద్య విక్రయిస్తుండగా సమాచారం మేరకు సిబ్బందితో దాడి చేశామన్నారు. అతని వద్ద నుంచి 25 క్వాటర్ బాటిళ్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.

'ఆరోగ్య సురక్ష' పేదలకు వరం



గువ్వలకుంట్లలో రోగులకు మందులు పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ, ఎంపీడీఓ

కొత్తపల్లి: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం గ్రామీణ ప్రాంతాలలోని పేదలకు వరంఅని జెడ్పీటీసీ సోమల సుధాకర్ రెడ్డి, ఎంపీడీఓ మేరి అన్నారు. మంగళవారం మండలంలోని గువ్వలకుంట్ల గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపును కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు దీపానాగవేణి ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామంలో 421 మందికి వైద్య సేవలు అందివారు. మహబూబ్ బాషా, విజయేంద్ర, ఎంపీటీసీ సోమల స్రవంతి, సీహెచ్ఓ బాలకృష్ణ పాల్గొన్నారు.

పగిడ్యాల: నెహ్రూనగర్ సచివాలయం 2 పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని సర్పంచ్ రాజేశ్వరి అధ్యక్షతన నిర్వహించారు. ఎంపీటీసీ చంద్రమోహన్ నాయుడు, వైఎస్సార్‌సీపీ మండల కార్యదర్శి పాలూరు వెంకటేశ్వర్లు, నాయకులు పులేంద్ర నాయుడు పాల్గొని ఆరోగ్య సురక్షపై ప్రజలకు అవగాహన కల్పించారు. శిబిరంలో వైద్యాధికారులు డాక్టర్ మోహన్, పూజారాణి తదితరులు 526 మంది రోగులు వైద్యసేవలు అందించారు.

మిడుతూరు: జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపుతో గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందుతుందని ఎంపీడీఓ జీఎన్ఎస్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపును నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యులు రాజు, భరత్‌కుమార్, శారద, వేణుగోపాల్, సీహెచ్ఓ రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

పాములపాడు మండలంలోని బానుముక్కల గ్రామంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపును ఎంపీడీఓ గోపీక్రిష్ణ సందర్శించారు. అంతకు మునుపు మహాత్మా గాంధీ చిత్రపటానికి పూల మాల వేసి నివాళ్లులర్పించారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ శ్రీనివాసులునాయుడు, డాక్టర్లు గులాబ్‌షా, శ్వేతా, రాజశేఖర్, హెల్త్ ఎడ్యుకేటర్ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

మహిళా ఓటర్లే కీలకం

మహానంది: మండలంలో మహిళా ఓటర్లే కీలకం కానున్నారు. మండలంలో తాజా జాబితా ప్రకారం మొత్తం 29,344 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 14,314 మంది ఉండగా, మహిళా ఓటర్లు 15,021 మంది, ట్రాన్స్‌జెండర్లు 9మంది ఉన్నట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. పురుష ఓటర్ల కంటే మహిళలు 707 మంది అధికంగా ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో త్యాగరాజస్వామి ఆరాధన



త్యాగరాజస్వామి చిత్రపటంతో ర్యాలీ నిర్వహిస్తున్న నాయీబ్రాహ్మణులు

ఆత్మకూరు: పట్టణంలో నాయీబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం త్యాగరాజ స్వామి ఆరాధన మహోత్సవాలను ఘనంగా నిర్వహించారు. సంఘం అధ్యక్షులు పగిడ్యాల శివ, గౌరవాధ్యక్షులు శివన్న మాట్లాడుతూ ప్రతి ఏడాది ఆరాధన మహోత్సవాలు నిర్వహిస్తామని, వచ్చే ఏడాది త్యాగరాజు మందిరాన్ని నిర్మిస్తామని చెప్పారు. అనంతరం కళాకారులను ఘనంగా సన్మానించారు. అంతకుమునుపు పట్టణంలో త్యాగరాజు స్వామి చిత్రపటంతో ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో నాయీబ్రాహ్మణ సంఘం నాయకులు నాగన్న, రామకృష్ణ, వీరన్న, గోకారి, డాక్టర్ లక్ష్మీనారాయణ, ఎల్లప్ప, గువ్వలకుంట్ల వెంకటేశ్వర్లులు పాల్గొన్నారు.